ప్రజాశక్తి
గురువారం 13 ఏప్రిల్ 2023
8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా





ప్రతి స్కీం వెనుక జగన్ స్కాం

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో చంద్రబాబు విసుర్లు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి స్కీం వెనుక పెద్ద స్కాంలు ఉన్నాయని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. మచిలీపట్నంలోని హిందూ కళాశాల గ్రౌండ్‌లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తామని జగన్ చెప్పాడన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక మోకరిల్లుతున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయకపోయారన్నారు. విశాఖ రైల్వేజోన్ సాధించలేదన్నారు. అమరావతి రాజధానిని కాదనీ, మూడు ముక్కలాడ ఆడుతున్నారన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు రూ.2 లక్షల కోట్లు బటన్ నొక్కారని జగన్ చెబుతున్నారన్నారు. కానీ ఆచరణలో రూ.2 లక్షల కోట్లు బొక్కారని విమర్శించారు. బొక్కిన సొమ్మంతా తాడేపల్లి ప్యాలెస్‌కు చేరుతుందన్నారు. దేశంలోనే అతి సంపన్న ముఖ్యమంత్రుల్లో జగన్ ప్రథమమైన వ్యక్తి అని చెప్పారు. ఆయన ఆస్తులు రూ.510 కోట్లు అని వివరించారు. డ్వాక్రా పొదుపు సంఘాలు తన మానస పుత్రికగా చెప్పారు. తానే డ్వాక్రా సంఘాలను ప్రపంచానికి పరిచయం చేశానన్నారు. మహిళల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వ హయాంలో ఎంతో ప్రాధాన్యత ఇచ్చామన్నారు. వైసిపి పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించారన్నారు. వచ్చే ఎన్నికల్లో 175 స్థానాల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి బంగాళాఖాతంలో జగన్‌ను కలిపే యాలన్నారు. బిసిలు, ఎస్సీలకు సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామన్నారు. జగన్ ఆయా తరగతులకు మేలు చేయకపోగా కీడు చేస్తున్నారన్నారు. కృష్ణానది పక్కనే ఉన్నా ఇసుక బంగారంగా మారిందన్నారు. ఇసుక అందుబాటులో లేక 50 లక్షలమంది భవన నిర్మాణ కార్మికులు పనుల్లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంత్రులు, (మిగతా 6లో)



14 నుండి 26 వరకు
సిపిఎం, సిపిఐ ప్రచార భేరి

- 14న విజయవాడలో బైక్ ర్యాలీ, ప్రారంభ సభ
- హాజరుకానున్న ప్రకాష్ కరత్, బినయ్ విశ్వం


ప్రకాష్‌కరత్


బినయ్ విశ్వం

ప్రజాశక్తి-విజయవాడ: "ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం! దేశాన్ని కాపాడుకుందా!!" నినాదంతో ఈనెల 14 నుండి 26వ తేదీ వరకు ప్రచార భేరి నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన జరిగే ఈ ప్రచార భేరీలో భాగంగా ఈనెల 14వ తేదీ ఉదయం 9 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద నుండి బైక్ ర్యాలీ, అనంతరం గవర్నరుపేట రాఘవయ్య పార్కు సమీపంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో ప్రచార ప్రారంభ సభ జరుగుతాయని వారు తెలిపారు. ప్రచార ప్రారంభ సభలో ముఖ్య అతిథులుగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్, సిపిఐ జాతీయ కార్యదర్శి బినయ్ విశ్వం పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాశీనాథ్, కోటేశ్వరరావు పిలుపునిచ్చారు.


ఉయ్యూరులో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రచార భేరి పోస్టర్ల ఆవిష్కరణ

వార్తలు లోపలి పేజీల్లో ▶

కృష్ణాజిల్లా పరిషత్ సిఇఒగా జ్యోతిబసు బాధ్యతలు



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారిగా వీర్ల జ్యోతి బసు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీఐఐసీ చీఫ్ జనరల్ మేనేజర్‌గా ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జ్యోతి బసు ఉద్యోగోన్నతిపై కృష్ణా జిల్లా పరిషత్ సిఇఒగా వచ్చారు. ఈ సందర్భంగా జ్యోతి బసు మాట్లాడుతూ జిల్లాలో ఎంపిడిఒగా, డ్వామా ఎపిడిగా,సర్వ శిక్ష అభియాన్ ఎఫ్ఎఒగా తాను విధులు నిర్వహించానని గుర్తుచేశారు. ముఖ్యంగా జిల్లా పరిషత్ ఆదాయ వనరుల పెంపునకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అందించే విధంగా చైర్‌పర్సన్ సహాయ, సహకారాలతో కృషి చేస్తామని తెలిపారు. తొలుత జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారికను మర్యాద పూర్వకంగా కలిసి ఆయన అభినందనలు తెలిపారు. ఇప్పటివరకు సిఇఒగా ఇంఛార్జిగా శ్రీనివాసరావు బాధ్యతలు నిర్వహించారు. బాధ్యతలు చేపట్టిన నూతన సిఇఒ జ్యోతి బసును కార్యాలయ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు.



గంజాయి ముఠా అరెస్టు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

కరుడుగట్టిన గంజాయి స్మగ్లర్లపై కృష్ణాజిల్లా పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి అరెస్టు చేశారు. కూచిపూడి, హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 13 మంది గంజాయి స్మగ్లర్లను అరెస్ట్ చేసి ఎస్పీ సమక్షంలో స్థానిక పోలీసు కార్యాలయంలో బుధవారం మీడియా ముందు ప్రవేశ పెట్టారు. నెల రోజులుగా గంజాయిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ 20 కేసుల్లో 62 మంది ముద్దాయిలను అదుపులోనికి తీసుకొని 60.535 కిలోల గంజాయి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత క్షణిక ఆనందం కోసం నూరేళ్ల జీవితాన్ని కాలరాసుకుంటున్నారన్నారు. కిక్కు వస్తుందన్న ఆలోచనలో తల్లిదండ్రుల ఆశలను తమ బంగారు భవిష్యత్తును ఆలోచించకుండా మత్తులో ఊగుతున్నారని తెలిపారు. యువతను నిర్వీర్యం చేస్తున్న గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం విక్రయాలను (మిగతా 6లో)

వేగవంతంగా భూసర్వే పనులు : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-నందిగామ : రాష్ట్ర వ్యాప్తంగా డ్రోన్‌ల ద్వారా భూ సర్వేలు వేగవంతంగా జరుగుతున్నాయని నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. బుధవారం నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న శాశ్వత భూ హక్కు - భూరక్ష పథకంలో డ్రోన్‌ల వినియోగం, వాటి పని తీరును నందిగామ ఎంఎల్‌ఎ పరిశీలించారు. భూములు రీ సర్వేలు వివరాలు, సర్వే కోసం ఉపయోగించే పరికరాలను, సర్వే ద్వారా వస్తున్న ఫలితాలను ఎంఎల్‌ఎ అడిగి తెలుసుకున్నారు. డ్రోన్లు, సర్వే ద్వారా వస్తున్న ఫలితాలను అదికారులు, ఎంఎల్‌ఎకు వివరించారు. అనంతరం ఎంఎల్‌ఎ జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ ఎపిలో భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించే విధంగా సిఎం జగన్ ప్రభుత్వం జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకం ద్వారా భూముల రీ సర్వేకు శ్రీ కారం చుట్టారని తెలిపారు. దీనిలో పూర్తి స్థాయిలో ఆదునిక టెక్నాలజీ ద్వారాడ్రోన్లను వినియోగించి, అక్షాంశాలు,రేఖాంశాలతో సహా పారదర్శకంగా సర్వే నిర్వహించి హద్దు రాళ్లను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఎపి ఆగ్రో డవలప మెంటు కార్పోరేషన్ డైరెక్టరు మంగునూరు కొండారెడ్డి,



కొండా కృష్ణారెడ్డి, మంగునూరు సుబ్బారెడ్డి, టౌన్ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

తంగిరాల సౌమ్య పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలో బుధ వారం మాజీ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు తరలివచ్చారు. నందిగామ గాంధీసెంటరులో భారీ ఎత్తున కేక్ తయారు చేసి సౌమ్య చేతుల మీదుగా కట్ చేయించారు. అనంతరం మెయిన్‌బజారు, పాత బస్టాండు, రైతుపేట, మున్సిపల్ ఆఫీస్, టిడిపి కార్యాలయం వరకు మాజీ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య భారీ బలప్రదర్శని నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణా సంచాలు కాల్చి ఎన్నికల వాతావరణం సృష్టించారు. టిడిపి సీనియర్, పలువురు టిడిపి కౌన్సిలర్లు, కోట వీరబాబు, వడ్డేల్లి సాంబశివరావు, కౌన్సిలర్ కామసాని సత్యవతి, టిడిపి నందిగామ మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి, మహంకాళి కోటేశ్వరరావు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న తంగిరాల సౌమ్య

మంగోల్లులో 'ఇదేం కర్మ'


ప్రజాశక్తి-వత్సవాయి : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి జాతీయ కోశాధికారి రాజగోపాల్ తాతయ్య అన్నారు. వత్సవాయి మండలం మంగోల్లు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వం వ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వడ్లమూడి రాంబాబు, చావా నాగేశ్వరరావు, మొల కష్ణారావు నారాయణరావు మాజీ ఏఎంసి డైరెక్టర్ నాగేశ్వరావు,, కొలేటి వెంకటేశ్వరరావు, ములకలపల్లి నవీన్, దొడ్డ హరిబాబు, పెదకాపు రాంబాబు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీనివాసరావుకు అభినందన సభ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని తక్కెలపాడు గ్రామ సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచుల సంఘం నూతన ఉపాధ్యక్షుడిగా ఎన్నిక య్యారు. ఈ సంధర్భంగా బుధవారం తక్కెళ్ళపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావుకి అభినందన సభ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ని టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ సెలవులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకష్ణారెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, అనుమంచిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ యానాల గోపీనాథ్, గ్రామ ఉప సర్పంచ్ ఆదిమల్ల కపారావు పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మండల వెంకటేశ్వరరావు (రోశయ్య) 4 వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన జ్ఞాపకార్ధం శ్రీ వెంకటేశ్వర క్లాత్ ఎంపోరియం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన గల జాతీయ రహదారి పక్కన బుధవారం చలివేంద్రాన్ని ఆయన కుమారులు మండల మురళీ మోహన్, సుధాకర్ ప్రారంభించారు. వేసవి లో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా తొలిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. రోశయ్య కుటుంబ సభ్యులు వాసా బ్రహ్మేశ్వర రావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల గ్రామ శివారులోని పెద్దగూడెం ప్రధాన రహదారి వద్ద రోడ్డు ప్రమాదం జరిగి వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. దేవరకోట గ్రామంలోని గూడెంకు చెందిన తాపీమేస్త్రి కొడాలి సునీల్, మరో వ్యక్తి బైక్ పై ప్రయాణిస్తుండగా, ట్రాక్టర్ ట్రక్కు తగలడంతో సునీల్ కాలికి తీవ్ర గాయం అవ్వడంతో స్థానికులు 108కు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన సిబ్బంది వచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

150 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్, సుధా టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో టాప్ స్టార్స్ హాస్పిటల్ ప్రముఖ ఎముకుల నిపుణుడు డాక్టర్ తుమాతి షణ్ముఖ, పలువురు వైద్యులతో ఉచిత వైద్యశిబిరం బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ గుండె వైద్య నిపుణుడు ప్రసాద్‌రెడ్డి గుండెకు సంబంధించిన వ్యాధులపై ప్రత్యేక అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మండేపూడి చటర్జీ, అర్బన్ జిల్లా ఆర్యవైశ్య యువజన నాయకులు గుడిపాటి కిషోర్, సంస్థ అధ్యక్షురాలు రాజరాజేశ్వరిదేవి, సంస్థ వ్యవస్థాపకుడు, కార్యదర్శి సాయి వినయ్‌కుమార్, సుధా టెక్నాలజీస్ ప్రొప్రైటర్ జగన్మోహన్‌రావు, లక్ష్మీ రాజశేఖర్, జై లక్ష్మీ పాల్గొన్నారు.



వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మైలవరం : ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి రోడ్డుపై పడడంతో వెనక వస్తున్న బస్సు చక్రాల కింద పడి ఒకరు మృతి చెందిన సంఘటన బుధవారం మైలవరం మండలంలోని గణపవరం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద జరిగింది. సేకరించిన వివరాలు ప్రకారం జి. కొండూరు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన కూరపాటి అనిల్(35) నూజివీడు వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్నాడు, విజయవాడ డిపోకు చెందిన 218ఆర్టీసీ బస్సు మైలవరం నుండి విజయవాడ వెళ్తుంది. గణపవరం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ద్విచక్ర వాహనం నడుపుతున్న అనిల్ అదుపుతప్పి ఆర్టీసీ బస్సు వెనుక టైర్ కింద పడ్డాడు. దీనితో అనిల్ అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటన స్థలానికి ఎస్ఐ రాంబాబు చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంబాబు తెలిపారు.

ఐదుగురికి జీవితఖైదు

ప్రజాశక్తి-విజయవాడ: ఒంటరిగా ఉన్న వద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని, హత్య చేసి నగలను దోచుకున్న ఐదుగురు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ విజయవాడ మహిళా సెషన్స్ కోర్ట్ జడ్జి ఐ.శైలజా దేవి మంగళవారం తీర్పునిచ్చారు. ఒక్కొక్కరికి రూ.1,300 జరిమానా విధించారు. పోరంకి గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ వేల్పూరి ప్రభుకుమార్, కూరగాయల వ్యాపారం చేసే సుంకర గోపి రాజు, తాడిగడపకు చెందిన ఆటోడ్రైవర్లు పొనమాల చక్రవర్తి, మోరం నాగదుర్గారావు, కామయ్యతోపుకు చెందిన మద్ది ఫణీంద్రకుమార్ విజయవాడ, కృష్ణాజిల్లాలోని ఒంటరిగా వున్న వద్ధ మహిళలను టార్గెట్ చేసి వారిపై రెక్కీ నిర్వహించి వారిని హత్యచేసి, బంగారు ఆభరణాలు దోచుకున్న కేసుల్లో 2021 జూన్ 23న పెనమలూరు పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి సుమారు రూ.10 లక్షల విలువైన బంగారు ఆభరణాలను, ఒక ఆటో, బైక్‌ను రికవరీ చేసినట్లు సిపి కాంతిరాణా టాటా తెలిపారు.



కేశినేని శ్వేత జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలో ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం నివాసంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం యువ నాయకురాలు కేశినేని శ్వేత జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ రామ్ రాజగోపాల్ తెదేపా శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జలసంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు ప్రథమశ్రేణి శాఖా గ్రంధాలయంలో విజయవాడ, నెహ్రూ యువ క కేంద్రం ఆధ్వర్యంలో జలసంరక్షణ కా ర్యక్రమాన్ని బుధవారం నిర్వహించా రు. నెహ్రూ యువజన కేంద్రం అధికారి రాము, కో ఆర్డినేటర్ వినోద్ పాల్గొని జలసంరక్షణ గురించి వివరించారు. వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాన్ని ని ర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, మెమెంటో లు, సర్టిఫికేట్ లు అందజేశారు.



అన్ని తరగతులకు సమప్రాధాన్యం : సామినేని

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగనన్న సంక్షేమ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకే కాకుండా అగ్రవర్ణాలలోని పేదలను సైతం గుర్తించి వారి ఆర్థిక పురోభివద్ధికి కషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని శాసనసభ్యులు సామినేని ఉదయ భాను పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ ఈబీసీ నేస్తం ద్వారా అక్కా చెల్లెమ్మల ఖాతాలో నగదు జమ చేసిన సందర్భంగా మండలంలోని గౌరవరం గ్రామంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికిఉదయభాను పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా 31,233 మంది లబ్ధిదారులకు 29.22 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, అదేవిధంగా జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా 3,553 మంది అక్క చెల్లెమ్మలకు వైయస్సార్ ఈబీసీ ద్వారా 5 కోట్ల 32 లక్షల 95 వేల రూపాయలు వారి ఖాతాలలో నగదు జమ చేశామన్నారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, డైరెక్టర్ కోమ్మినేని రవిశంకర్, సొసైటీ అధ్యక్షులు సయ్యద్ బాల సైదా, కందుల నర్సిరెడ్డి, అన్నబత్తుల శ్రీను, కత్తుల రమేష్, మందడపు జగదీష్, సుధీర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎంఎల్ఎ

అసంపూర్తిగా చెరువు సుందరీకరణ పనులు

ప్రజాశక్తి-గన్నవరం :విమానాశ్రయం నుంచి కారులో రివ్వున విజయవాడ వెళ్తున్న వారికి మధ్యలో కేసరపల్లి వద్ద ఉన్న చెరువు అందంగా కనిపించాలి. దాని నుంచి వచ్చే గాలి ఆహ్లాదంగా ఉండాలి. యువకులు, వృద్ధులకు వాకింగ్ చేయడం ద్వారా ఆరోగ్యం పంచేదిగా ఉండాలి. అందుకు చెరువుతో పాటు చుట్టూ అభివద్ధి చేయాలని గత ప్రభుత్వం చెప్పింది. సిఆర్డిఎ అధికారులు నిధులు ఇచ్చారు. కానీ ఐదేళ్లకు పనులు పూర్తి చేయలేదు. నాటే వాస్తీగా పనులు చేసి వదిలేశారు. దీంతో గ్రామస్తుల ఆశలు అడియాశలు అయ్యాయి. ఈ చెరువు సుందరీకరణ చేసేందుకు రూ. 4 కోట్లు నిధులు కేటాయించారు. అయితే ప్రారంభం లో చెరువు చుట్టూ ఉన్న ఇళ్లను బలవంతం రెవెన్యూ అధికారులు తొ లగించారు. ఎమ్మెల్యే వంశీ గ్రామంలోకి వచ్చి నిర్వాశితులతో చర్చించి, ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఇంత వరకు నిర్వాశితులకు ఇళ్ల స్థలాలు చూపకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు.

అసంపూర్తిగా పనులు

కాంట్రాక్టర్ చెరువు అభివద్ధి పనులు ఆరంభంలో వేగంగా చేయించారు. చెరువునిలోతు చేయడంతో పాటు చుట్టూ కట్టలు వేసి రోడ్డుపరిచారు. ఊర్లోముగుగు చెరువులోకి రాకుండా బయటకు వెళ్లేలా తూము లు ఏర్పాటు చేశారు. చెరువు చుట్టూ రోడ్డు వేసి వాకింగ్, సైక్లింగ్లకు కోసం రెండు ట్రాక్ ల నిర్మాణం చేపట్టారు. పనులన్నీ 70 శాతం పూర్తయ్యాయి. ఆతర్వాత మిగిలిన పనులు నత్తనడకన సాగాయి. నేటికీ పను లు పూర్తి చేయకుండా వదిలేశారు. ఆధునిక హంగులతో చెరువుని సుందరీకరణ చేసి, అందులో బోటింగ్ ఏర్పాటు చేస్తామని, పిల్లలు ఆడుకునేందుకు వసతులు, పెద్దలు వాకింగ్ చేయడానికి ట్రాక్ నిర్మిస్తామని చెప్పడంతో స్థానికులు చెరువు రూపురేఖలు మారిపోతాయని ఆశించారు. ఏళ్లు గడిచిపోతున్నా పనులు పూర్తి చేయలేదు. ఎందుకిలా జరిగిందో అర్థం కావడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. సిఆర్డీఏలో నిధులు పుష్కలంగా ఉన్నా పనులు సక్రమంగా చేయించకపోవడం పట్ల అభ్యంతరం చెబుతున్నారు. గ్రామం నడిబొడ్డున ఉన్న చెరువునిపూర్తి స్థాయిలో అభివద్ధి చేయకుండా వదిలేస్తే ఎలాగని ప్రశ్నిస్తున్నారు. నాలుగు కోట్ల రూపాయల ప్రాజెక్టుని సగంలో ఆపేయడం సరి కాదని గ్రామస్తులు పేర్కొంటున్నారు.



చెరువులోతు చేయడంతో 'సుడిగుండలా మారిందని, దాంట్లో ఎవరైన పిల్లలు పడితే అంతే సంగతులని ఆందోళన చెం దుతున్నారు. 'చెరువు గట్టు పక్కనే స్కూలు ఉందని, ఎప్పుడేం జరుగుతుందో తెలియదని చెబుతున్నారు. ఎప్పటికి వీటిని పూర్తి చేస్తారో తెలియని పరిస్థితి నెలకొందంటున్నారు.

ప్రభుత్వం స్పందించాలి : రంగారావు,

చెరువు సుందరీకరణ విషయంలో సిఆర్డీఏ అధికారులదే పూర్తి బా ధ్యత. పనులు పూర్తి చేయడంలో వారే స్పందించాలి. కాంట్రాక్టర్తో పనులు చేయించాలి. ఆరంభంలో బాగానే పనులు చేసినా తర్వాత నిదానించారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఏదేమైనా చెరువు సుందరీకరణను పూర్తి చేసి ఇవ్వాలి.

నిర్వాశితులకు ఇళ్లు ఇవ్వలేదు.. రాంబాబు,

ఇళ్లు కోల్పోయిన నిర్వాశితుల పరిస్థితి ఏమిటో తెలియడం లేదు. వా రికి ఐటీ పార్కు వద్ద ప్రభుత్వ భూమిలో స్థలాలు ఇస్తామని చెప్పారు. కానీ ఇంత వరకు పని జరగలేదని నిర్వాశితులు అంటున్నారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి కొన్ని సమస్యలు రావడంతో ఆగిపోయినట్లుగా తెలుస్తోంది.

వివిఎన్పురంలో గ్రావెల్ రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి శివారు వెంకట నరసింహపురం కాలనీలో అంతర్గత రోడ్లను గ్రావెల్ రోడ్లుగా అభివద్ధి చేసే పనులకు బుధవారం ఎంపిపి అనగాని రవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముందుగా పంచాయతీ నిధులు 20 లక్షల రూపాయలతో గ్రావెల్ రోడ్లు అభివద్ధి చేస్తారని చెప్పారు. వి ఎన్ పురం కాలనీలోని 56 అంతర్గత రోడ్లు1.08 కిలో మీటర్లు పొడవు రోడ్లు నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రామిశెట్టి అంజనీకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు ఎలిజబెత్ రాణి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ. గౌసాని, సర్పంచ్ చెల్రోలు లక్ష్మీ మౌనిక. వైస్ ఎంపిపి కాలగడ్డ శివనాగ రాజకుమారి పాల్గొన్నారు.



డీఎస్సీ ఉత్తీర్ణులకు నియామకపత్రాలు అందజేత



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి ఎంతో ప్రాధాన్య పిలుస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి తాహెర సుల్తానా పేర్కొన్నారు. 1998లో డీఎస్సీలో ఎంపికైన వారిలో 196 మంది అభ్యర్థులకు విద్యాశాఖ సమావేశ హాలులో కౌన్సిలింగ్ నిర్వహించి బుధవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఎంతో ప్రాధాన్య ఇస్తుందని అందులో భాగంగానే పాఠశాలలో ఖాళీగా ఉన్నా పోస్టుల భర్తీలో మొత్తం 183 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి వారు కోరుకున్న స్థానాల్లో నియామక నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు.450 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి అజీజ్ పలువురు సుపరెంట్లు పాల్గొన్నారు.

కమ్యూనిటీ రోస్టర్ పాటించక పోవడం వల్ల తాము ఉద్యోగాలు కోల్పోయాం

ప్రభుత్వం చేపట్టిన ఈ నియామకాల్లో కమ్యూనిటీ రోస్టర్ పాటించక పోవడం వల్ల ఎస్ సి, ఎస్టీ,బి సి అభ్యర్థులు ఉద్యోగాలు కోల్పోయాం అని వంకా వెంకటేశ్వరరావు అనే అభ్యర్థి జిల్లా విద్యాశాఖాధికారి వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తమ వర్గాలను మోసం చేసిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి కమ్యూనిటీ రోస్టర్ పాటించి తిరిగి నియామకాలు చేపట్టాలని లేదంటే తామంతా ఆత్మ హత్యలు చేకోవాలసి వస్తుందని తెలిపారు.

అంబేద్కర్, జగ్జీవన్రామ్ చిత్రపటాలు అందజేత

ప్రజాశక్తి-గుడివాడ : దేశానికి రాజ్యాంగాన్ని అందజేసిన అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబుజగన్జీవన్రామ్ల పోటోలను ఎస్పిఎస్ పాఠశాలకు అందించిన గుడివాడ సుమిత్రకుమార్ అభినందనీ యుడని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక ఎస్పిఎస్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్, బాబు జగ్జీవన్రామ్ పోటోలను విద్యా కమిటి చైర్మన్ గుడివాడ సుమిత్రకుమార్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిఇటి మడకా ప్రసాద్, తదితరులు పాలొన్నారు.

'లింగ నిర్ధారణ నియంత్రణ చట్టం పటిష్టంగా అమలు'

● జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గీతాబాయి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పిసిపిఎన్డిటి చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గీతాబాయి పేర్కొన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి నగరంలోని వారి కార్యాలయ చాంబర్లో గర్భస్థ పిండ నిర్ధారణ నియంత్రణ చట్టంపై జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓ మాట్లాడుతూ జిల్లాలో 85 స్కాన్ సెంటర్లను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, అందులో 11 ప్రభుత్వ స్కానింగ్ సెంటర్లు కాగా 74 ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు ఉన్నాయన్నారు. గర్భస్థ పిండ శిశువు నిర్ధారణ పరీక్షలు



మాట్లాడుతున్న డాక్టర్ గీతాబాయి

చేయకుండా నియంత్రించేందుకు ప్రజల్లో విస్తతంగా అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. అన్ని స్కానింగ్ సెంటర్లు సకాలంలో నివేదికలు అందజేస్తు న్నాయన్నారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్లను తరచూ తనిఖీలు చేయడం జరుగుతుందని రానున్న రోజుల్లో మరింత ముమ్మురంగా తనిఖీలు చేస్తామని చెప్పారు. స్కానింగ్ సెంటర్ల యాజమాన్యాలతో తరచుగా సమావేశాలు నిర్వహించి గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్షలు జరగకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా దరఖాస్తు చేసుకున్న ఒక స్కానింగ్ సెంటర్ కు అనుమతిని, పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసుకున్న 11 స్కానింగ్ సెంటర్లకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. ఈసమావేశంలో కమిటీ సభ్యులు గైనకాలజిస్ట్ డాక్టర్ ఎన్. లీల ప్రియదర్శిని, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శంకర్, రేడియాలజిస్టు ఐ.వినీల్, జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.వి.వరదరాజులు, డి ఐ పి ఆర్ ఓ. యమ్.వెంకటేశ్వర ప్రసాద్, ఎన్జీవోలు పాల్గొన్నారు.



ఉపాధి పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అన్ని గ్రామాలలో పనులు చేయాలని మండల అభివద్ధి అధికారి సుధా ప్రవీణ్ అన్నారు. బుధవారం పమిడి ముక్కల మండల అభివద్ధి కార్యాలయంలో ఆయన ఫీల్డ్ అసిస్టెంట్లతో మాట్లాడుతూ మామిడిపల్లి, హనుమంతపురం గ్రామాలలో అభివద్ధి పనులు చేపట్టాలని కాలువ తవ్వకం వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాలలో మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో పనులు వేగవంతం చేయాలని, కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమారి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్

ప్రజాశక్తి-గుడివాడ : వైసిపి నాయకుడు పెద్దఎరికిపాడు ఇన్చార్జి రేమల్లి నీలాకాంత్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక 25 వార్డులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



వాలంటీర్ల ఎంపికకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-పమిడిముక్కల : గ్రామ వాలంటీర్ల అర్హతను బట్టి ఖాళీ పోస్టులను భర్తీ చేస్తున్నామని మండల అభివద్ధి అధికారి సుధా ప్రవీణ్ అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలం లోని అభివద్ధి కార్యాలయంలో వాలంటీర్లకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజా మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమం ప్రజలకు అందాలనే ఉద్దేశ్యంతో వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. కొడమంచిలి మహేష్, నంద్యాల సీతారామయ్య, గరికపాడు బుజ్జి, కో ఆప్షన్ సభ్యులు మీర్జాది నాయక్ ఆలీ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయ ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని వినతి

ప్రజాశక్తి - మొవ్వ : మహాకవి క్షేత్రయ్య పేరిట దేవాదాయశాఖ, దాతలు సమకూర్చిన నిధులతో నిర్మితమ వుతున్న క్షేత్రయ్య ఆరాధనా మండపంలో ఇతర ప్రభుత్వ కార్యాలయ ఏర్పాటుకు లీజుకు ఇవ్వనున్నట్లు ప్రచారం జరగడం పట్ల స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. క్షేత్రయ్య పద రచనతో ఎంతో ప్రాచుర్యం కల్గిన మొవ్వలో నిర్మింప బడుతున్న క్షేత్రయ్య ఆరాధనా మండపాన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సంబంధం లేని ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించేందుకు లీజుకు ఇవ్వనున్నట్లు వెళ్లడి కావడంతో స్థానికులు అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక భీమేశ్వర స్వామి వారి ఆలయ ఆవరణలో దేవాదాయశాఖకు చెందిన స్థలంలో నిర్మింప బడుతున్న ఈ క్షేత్రయ్య ఆరాధనా మండపానికి దేవాదాయశాఖ నుండి సుమారు రూ.31 లక్షలు మంజూరు కాగా స్థానిక పరిసర ప్రాంతాల దాతలు రూ.25లక్షలు విరాళంగా అందజేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా నిర్మాణపు పనులు కూడా నత్తనడకన కొనసాగుతున్నాయన్న ఆరోపణలున్నాయి.

బిజెపి నుంచి దేశాన్ని కాపాడుకోవాలి

- సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ
- బిజెపి ప్రజావ్యతిరేక విధానాలపై పోరు ప్రచారభేరి గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : ప్రజా వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని సిపిఎం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నంలోని సిపిఎం కామ్రేడ్ వెలగా లక్ష్మణరావు భవన్ కార్యాల యంలో ఆ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి ప్రజావ్యతిరేక విధానాలపై పోరు ప్రచారభేరి గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ డివి కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుందని, ఇటువంటి ప్రభుత్వాన్ని గద్దె దింపటానికి కృషి చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపదని కార్పోరేట్ల పరంచేస్తూ పేద ప్రజలపై పన్నుల మోత ప్రారంభ మయిందన్నారు. పెట్రోలు డీజిల్ ధరలు అమాంతం పెంచేశారని, నిత్యావసర సరుకులు పేద ప్రజలకు వంటింట్లో మంటల మారి పోయిందన్నారు. కడుపునిండా పౌష్టికాహారం తినే పరిస్థితులు పేదవారికి లేకుండా చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు బిఎస్ఎన్ఎల్ ఎల్ఐసి రైల్వే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఇతర సంస్థలన్నింటిని ఆదానీ అబానీలకు కట్టబెడుతూ దేశసంపదను దోచిపెడుతున్నారని వాపోయారు. కేంద్రప్రభుత్వ కార్మిక వ్యతిరేక చర్యలలో భాగంగా కార్మిక హక్కులు బిజెపి కాలరాస్తోందని ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలపై క్యాంపెయిన్‌లో కార్మికులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్, కమిటీ సభ్యులు ఎ విఠల్‌రావు, కొండలరావు, ప్రకాష్, బాబ్జీ, నారాయణ, బాషా, వీరయ్య, బేబీ, సరోజిని, పార్వతీ, వెంక్రటావమ్మ, సత్యగౌనీ, రమణమ్మ, మురళీ, కాంతారావు, కామేశ్వరరావు, పాపయ్యనాయుడు, రఘు, శ్రీను, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు

ప్రజాశక్తి-మైలవరం : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించుదామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపదను పెట్టుబడుదారులకు దార దత్తం చేస్తూ పేద ప్రజలపై అధిక బారాలు మోపుతున్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వలేదని విభజన సమయంలో ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయలేదని పోలవరానికి ద్రోహం చేశారని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ చేస్తున్నారని విమర్శించారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ప్రజలంతా ఐక్యంగా కలిసి రావాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి రావురి రమేష్ బాబు, మండల నాయకులు సిహెచ్ సుధాకర్,పత్తిపాటి జ్యోతి, పత్తిపాటి నాగేశ్వర రావు, సందిపాము ఇసాక్, మందా.స్వామి పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక నిరంకుశ

మతోన్మాధ బిజెపిని సాగనంపండి : సిపిఎం,సిపిఐ

ప్రజాశక్తి-నందిగామ : ప్రజావ్యతిరేక నిరంకుశ మతోన్మాధ బిజెపిని సాగనంపాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు, సిపిఐ నందిగామ ఏరియా కార్యదర్శి చుండూరు సుబ్బారావు, సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి కటారపు గోపాల్‌లు పిలుపునిచ్చారు. బుధవారం నందిగామ పట్టణంలోని కామ్రేడ్ చంద్రరాజేశ్వరరావు భవన్‌లో సిపిఎం, సిపిఐ నందిగామ మండల సభ్యులు సమావేశం జరిగింది.అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో సిపిఎం,సిపిఐ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై 21,22 తేదీల్లో గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 24న నందిగామ గాంధీ సెంటరులో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈకార్య క్రమంలో నందిగామ సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిమ్, గోపి నాయక్, మన్నెం నారాయణరావు, కె.ఛామంతి, అంజి,నాగభూషణం, శేషగిరిరావు,హస్సేన్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలైన సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న మోడీ హటావో - దేశ్ బచావో పేరుతో ప్రచార బేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్ టి ఆర్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్ తెలిపారు. బుధవారం పట్టణంలోని సిపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిధిగా దోనేపూడి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సీపీఐ నాయకులతో కలిసి ఆయన ప్రచార భేరి కి సంభందించిన గోడ పత్రిక ను విడుదల చేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గ సహాయ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనబోయిన శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి మా శెట్టి రమేష్ బాబు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నంలో గోడపత్రిక ఆవిష్కరిస్తున్న డివి కృష్ణ


మైలవరంలో...


జగ్గయ్యపేటలో...


నందిగామలో...

సిఐటియు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గం 50వ డివిజన్ రాఘవరెడ్డి రోడ్డు భగత్ సింగ్ చలివేంద్రం వద్ద డివిజన్ స్థానిక పెద్దలు సరగడ అప్పల రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సూరిబాబు సార ధ్యంలో బుధవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. డివిజన్ కార్పొరేటర్ బోయి సత్తిబాబు ఈ కార్యక్రమంలో పాల్గొని మజ్జిగను పంపిణీ చేశారు. అనంతరం బోయి సత్యబాబు మాట్లాడుతూ ఈ మండువేసవిలో పెద్దల జ్ఞాపకార్థం మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని తెలిపారు. ఈ ప్రాంతంలో స్థానిక పెద్దలు ప్రజలు వారి కుటుంబాల్లో పుట్టినరోజులు జ్ఞాపకార్థాలు సంద ర్భంగా ప్రజల దాహార్తి తీర్చే విధంగా చలివేంద్రం నిర్వహించడం, మజ్జిగ పంపిణీలు చేయడం మానవసేవే - మాధవసేవ అన్న పెద్దల సూక్తిని ఆచరించి తోటి మానవుల పట్ల సేవా, శాంతి, సాభ్రాతత్వం పెంపొందించుకునే దానికి వీలు పడుతుందని తెలిపారు, ఈ సేవలో స్థానిక ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ రమేష్, వి రాంబాబు, కె పాపారావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వేలం పాటల ఆదాయం రూ.3.93 లక్షలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి చెందిన వివిధ రకాల భూములకు నిర్వహించిన బహిరంగ వేలం పాటలు ద్వారా అమ్మవారికి 3 ,93,000/ రూపాయల ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి లీలా కుమార్ తెలిపారు. బుధవారం అమ్మవారి ఆలయ భూముల 25.06 ఎకరాలకు విడి విడిగా వేలం పాటలు నిర్వహించగా గ్రామానికి చెందిన రైతులు పాడుకున్నారన్నారు. మొత్తం వెరసి ఈ ఆదాయం వచ్చిందని ఆలయ అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్న కేశవ రావు ధర్మకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

భవానీపురం సిఐగా అబ్దుల్ సలాం బాధ్యతలు స్వీకారం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పోలీస్‌స్టేషన్ సీఐగా అబ్దుల్ సలాం బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సీఐగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా ఉత్తర్వుల మేరకు ట్రాఫిక్-3 స్టేషన్ సీఐగా ఉన్న అబ్దుల్ సలాంను భవానీపురం పోలీస స్టేషన్‌కు సిఐగా నియమిం చారు. స్టేషన్ సిబ్బంది సహకారాంతో అందరినీ కలుపుకుని తనవంతు పనిచేస్తానని సిఐ సలాం తెలిపారు.



గడపగడపకూ మనప్రభుత్వం

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్

స్థానిక 63 వ డివిజన్ 276 వ వార్డు సచివాలయ పరిధిలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్నిప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు బుధవారం నిర్వహించారు. రాధానగర్, డాక్టర్స్ కాలనీలో విస్తతంగా పర్యటించి.. 210 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబాలకు మూడున్నరేళ్లలో జరిగిన మేలును బుక్ లెట్ల ద్వారా తెలియజేశారు. పర్యటనలో భాగంగా 276వ వార్డు సచివాలయాన్ని మల్లాది విష్ణు సందర్శించారు.ప్రతిరోజూ స్వీకరించే అర్జీలను తప్పనిసరిగా రికార్డులలో పొందుపర్చాలని సూచించారు. నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ, డివిజన్ కోఆర్డినేటర్ పసుపులేటి యేసు, నాయకులు మోదుగుల గణేష్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాలు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని పోచంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గరుడాచలంలో వేంచేసియున్న శ్రీ వీర నరసింహ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో 82 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను బుధవారం విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని నానితో కలసి శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభిం చారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు మండవ శ్రీనివాస్ గౌడ్, పోచంపల్లి గ్రామ సర్పంచ్ బూతుకూరి లక్ష్మీ నాగిరెడ్డి పాల్గొన్నారు.



16న రాంప్రదీప్‌కు పూలే స్మారక అవార్డు

ప్రజాశక్తి -తిరువూరు : జనవిజ్ఞానవేదిక(జెవివి) ప్రతినిధి ఎం. రాంప్రదీప్ మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డుకు ఎంపికయ్యారు. ఈనెల 16వ తేదీన తిరుపతిలో జరగనున్న మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డు గ్రహీతలకు ఆంధ్రప్రదేశ్ కు చెందిన పూలే టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అవార్డ్ ప్రదానం చేయనున్నట్లు రాంప్ర దీప్ బుధవారం తెలిపారు. జెవివి ఆ ధ్వర్యంలో ప్రతి ఏటా వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంపులలో భాగంగా ఉచి తంగా పేద విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లి ష్ తరగతులు బోధిస్తున్నందుకు ఈ అవార్డు వచ్చినట్లు చెప్పారు. జస్టిస్ చంద్రకుమార్, తిరుపతి జిల్లా విద్యా శాఖాధికారి డాక్టర్ వి.శేఖర్, ఆనంద్ సమక్షంలో అవార్డు తీసుకోనున్నట్లు తెలిపారు.

లయోలా కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు


మాట్లాడుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్


ప్లాటినం జూబ్లీ మెమోరియల్ బిల్డింగ్ ప్రారంభిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, తదితరులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు బుధవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలకు దేశ వ్యాప్తంగా మంచి పేరు ఉందని, ఇక్కడ చదివిన వారు ఎంతో మంది దేశ, విదేశాలలో ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. రానున్న కాలంలో మరింత మందిని ఉన్నత స్థానానికి తీసుకువెళ్లి చక్కటి విద్యను అందించడంలో లయోలా కళాశాల కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా కళాశాలలో నూతనంగా నిర్మించిన ప్లాటినం జూబ్లీ మెమోరియల్ బిల్డింగ్‌ను , కమ్యూనిటీ విలేజ్ బిల్డింగ్‌లను రాష్ట్ర గవర్నర్ ప్రారంభించారు. ప్రత్యేక అతిధిగా పాల్గొన్న రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాలకు ఎంతో చరిత్ర ఉందన్నారు. 1953లో లయోలా కళాశాలను ప్రారంభిం చారని అప్పటి నుండి నేటి వరకు ఉన్నత విలువలతో కూడిన విద్యాను అందించడంలో లయోలా అగ్రస్థానంలో ఉందన్నారు. ఇంటర్, డిగ్రీతో పాటు పిజి కోర్సులు, ఇంజనీరింగ్ కోర్సులను కూడా అందిస్తుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రా లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జిఎపి కిషోర్ మాట్లాడుతూ కళాశాల ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ఏవిధంగా అభివృద్ధి సాధించిందో నివేదికను అందచేశారు. ఈకార్యక్రమంలో కృష్ణా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. రామమోహనరావు, విజయవాడ డయోసిస్ బిషప్ రెవరెంట్ డాక్టర్ టి.జోసఫ్ రాజారావు, కళాశాల మీడియా కో ఆర్డినేటర్ డాక్టర్ జి.సహాయ భాస్కరన్ , పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళాసాధికారతే లక్ష్యంగా వైఎస్సార్ఇబిసి నేస్తం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మహిళా సాధికారత సాధనే లక్ష్యంగా వైయస్ఆర్ ఈబీసీ నేస్తం ప్రభుత్వం అమలు చేస్తోందని కలక్టర్ రంజిత్ బాషా అన్నారు.జిల్లాలో ఈబీసీ నేస్తం 2వ విడత 11,748 మంది లబ్దిదారులకు రూ. 17.62 కోట్ల రూ.లు పంపిణీ చేసిన కలెక్టర్ వైయస్ ఆర్ ఈబీసీ వేస్తం పథకం క్రింద 11,748 మంది లబ్దిదారులకు రూ.17.62 కోట్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. బుధవారం కలెక్టరేట్ విపి హాలులో నిర్వహించిన వైయస్ఆర్ ఈబీసీ నేస్తం జిల్లా స్థాయి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భుగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం ప్రకాశం జిల్లా మార్కాపురంలో వైయస్ఆర్



చెక్కు అందజేస్తున్న కలెక్టర్ పి.రంజిత్‌భాష

ఈబీసీ నేస్తం రెండవ విడత ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా 4.39 లక్షల మంది లబ్దిదారులకు 58.60 కోట్ల రూ.లు బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కష్ణా జిల్లాలో 11,748 మందికి ఒకొక్కరికి రూ.15 వేలు చొప్పున మొత్తం రూ.17.62 కోట్లను మంజూరు చేసి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు కలెక్టర్ నమూనా చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ, డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, డిఆర్ డిఎ పీడీ పిఎస్ఆర్ ప్రసాద్, జిల్లా బిసి సంక్షేమాధి కారి ఎ. శ్రీనివాసరావు, జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఫణి దూర్జటి తదితరులు పాల్గొన్నారు. **ఉంగుటూరు :** పేద మహిళలను ఆదుకోవడం కోసం ఈబీసీ నేస్తం పథకాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. బుధవారం ఉంగుటూరులో ఆయన మాట్లాడుతూ ఉంగుటూరు మండలం నందు 27 గ్రామ పంచాయతీలోని 441 మందికి ఈబీసీ నేస్తం ద్వారా రూ.6,61,5000 సొమ్ము జమ చేశారన్నారు. తేలప్రోలులో వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు.

కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో చంద్రబాబుకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బుధవారం విజయవాడ మచిలీపట్నం చేరుకున్న టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మాజీ మంత్రి టిడిపి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. సాయంత్రం నాలగు గంటల నుండి మూడు స్థంభాల సెంటర్‌లో చంద్రబాబు రాక కోసం నాయకులు, కార్యకర్తలు ఎదురు చూశారు. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం కన్నా మూడు గంటలు ఆలస్యంగా వచ్చారు.రాత్రి తొమ్మిది గంటలకు మూడు స్థంభాల సెంటర్ కు చేరుకున్న చంద్రబాబు నాయుడుకి కొల్లు రవీంద్ర గజ మాలతో ఘనంగా స్వాగతం పలికారు. కాన్వాయ్ ముందు కార్యకర్తలతో నడుస్తున్న రవీంద్రను చంద్రబాబు నాయుడు కాన్వాయ్ పైకి రావాలని సూచించడంతో పైకి ఎక్కారు. అక్కడ నుండి ప్రధాన రహదారులు మీదుగా కోనేరు సెంటర్ , రేవతి సెంటర్ వైపు రామానాయుడుపేట నుండి హిందూ కాలేజీలో సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపి, టిడిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, పెడన నియోజకవర్గ ఇన్చార్జి కాగిత కష్ణ ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. **పమిడిముక్కల :** రాబోయే ఎన్నికల్లో గెలుపొందటం ద్వారా అధికారంలోకి రాబోతున్నామని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. పమిడిముక్కల మండలంలోని గోపాలపాలెం రోడ్డు వద్ద చంద్రబాబు నాయుడుకు గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. వైసిపి పాలనకు చరమగీతం పాడే సమయం త్వరలోనే ఆసన్నం కానుందన్నారు. టిడిపి మండల అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, మేడూరు వెంకటసుబ్బయ్య, లింగమనేని రామారావు, కొడాలి కోటేశ్వరావు, కొల్లూరు బాబ్జీ, అబ్బాస్ ఆలీ, తాతినేని రామబ్రహ్మం, జక్కా శ్రీనివాసరావు, కుమ్మర రామారావు, పమిడిముక్కల సర్పంచ్ ముళ్ళపూడి సునీత, మర్రివాడ గ్రామ సర్పంచ్ వంపుకడవల ఫ్రాన్సిస్, గొల్లపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు. టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల



ప్రజలకు అభివాదం చేస్తున్న చంద్రబాబు, కొల్లు రవీంద్ర

కుమార్‌రాజా ఆధ్వర్యంలో పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు బందరు తరలివెళ్లారు. **ఉయ్యూరు :** ఉయ్యూరు మండలంలోని చిన ఓగిరాల నుండి భారీ కటౌట్లతో గజమాలతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. టిడిపి సీనియర్ నాయకులు వీరపనేని శివరామ్, మండల పార్టీ అధ్యక్షులు వెనిగండ్ల కుటుంబరావు సారధ్యంలో వేలాది మందితో బైక్ ర్యాలీ నిర్వహించారు. హరికృష్ణ కుమార్తె సుహాసిని సోదరుడు రామకృష్ణ చినబోగిరాలలో సందడి చేశారు. మండల నాయకులు కాకాని శీను ఎలమంచిలి రవి, పరిమి భాస్కర్ కుమార్ స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. గండిగుంట గ్రామంలో బైపాస్ రోడ్డుపై దండమూడి చౌదరి నాయకత్వంలో టిడిపి శ్రేణులు స్వాగతం పలికారు. **అవనిగడ్డ :** మచిలీపట్నంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రానికి ఇదేమి కర్మ సభకు అవనిగడ్డ నుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. సభను విజయవంతం చేసేందుకు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, కార్యదర్శి కర్ర సుధాకర్ బండే రాఘవ, తెలుగు మహిళా సంఘం నాయకులు తలసిల స్వర్ణలత, బండే కనకదుర్గ, యుగంధరి, విశ్వనాథపల్లి పాప తదితరులసమక్షంలో మచిలీపట్నం తరలి వెళ్లారు. **ఘంటసాల :** ఘంటసాల మండలం లంకపల్లి గ్రామంలో సభకు బయలుదేరిన కార్యకర్తల బైక్ ఆటో ర్యాలీని మాజీ మొవ్వ మార్కెట్ యార్డ్ చైర్మన్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపికి వ్యతిరేకంగా ప్రచార భేరి

సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-ఉయ్యూరు

'ప్రజా వ్యతిరేక, నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం.దేశాన్ని కాపాడుకుందాం' అనే నినాదంతో సిపిఐ, సిపిఎం నాయకులు కలిసి ప్రచార భేరి నిర్వహించారు. బుధవారం ఉయ్యూరు మానికొండ సుబ్బారావు సూర్యవతి స్మారక భవనంలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ రఘు, ఎం.రాజేష్, కె.శివ నాగేంద్రం, జిల్లా కమిటీ సభ్యులు ఆర్‌సిపి రెడ్డి, ఎం.వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా ఇన్చార్జి కార్యదర్శి టి.తాతయ్య, సహాయ కార్యదర్శి అడ్డా ప్రసాద్ ప్రచార భేరి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వై.నరసింహారావు, టి.తాతయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాల్సిన సమయం వచ్చిందన్నారు. మోడీ, అమిత్‌షాల నాయకత్వంలో బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు ప్రజల మధ్య మత ఉద్రిక్తలను రెచ్చగొడుతున్నాయన్నారు. ఆదానీ, అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోచిపెట్టి ప్రజల జీవనోపాధి దెబ్బతినే కుట్రలు పన్నుతున్నారన్నారు. ఈనెల 14 నుండి మేడే వరకు సాగే ప్రచార ఉద్యమానికి ఊరూర తమతో పాటు ప్రజలంతా కలిసి ఐక్యంగా ఉద్యమించాలని కోరారు.

సఫ్దర్ హష్మికి ఘన నివాళి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

సఫ్దర్ హష్మి స్ఫూర్తితో యువత కళాకారులుగా మారి ప్రజలను చైతన్య పరచాలని ప్రజానాట్యమండలి అధ్యక్షురాలు సిహెచ్ విజయలక్ష్మి కోరారు. అభ్యుదయ వాది, కళారంగాన్ని ప్రోత్సాహకర్త సఫ్దర్ హష్మి 69వ జన్మదిన వేడుకలు



నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజానాట్యమండలి కళాకారుల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రం కన్వీనర్ పి.నాగయ్య మాట్లాడుతూ హష్మీ గొప్ప గాయకులు అని పేర్కొన్నారు. పలు కళారూపాలు ద్వారా ప్రజలను చైతన్య పర్చారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్షురాలు సిహెచ్ విజయలక్ష్మి మహిళా సంఘం కార్యదర్శి కే సుజాత ఎం పద్మ టీ చాందిని, వివి రమణారావు, అంబా ప్రసాదు, ఎండి యూనస్ ,సిహెచ్ రాజేష్ లు పాల్గొన్నారు **ఉయ్యూరు :** వీధి నాటికను పోరాట ఆయుధంగా మలచిన ప్రజా నాయకుడు, దర్శకుడు, రచయిత, నటుడు, కాంగ్రెస్ గుండాల చేతిలో బలైన సఫ్టర్ హష్మి 69వ జయంతి సందర్భంగా ఉయ్యూరు శ్రామిక భవనంలో సభ జరిగింది. సీనియర్ కళాకారుడు వాకా రామచంద్ర రావు హష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కంభం కొండబాబు, ఎస్‌కె ఖాసీం, కళాకారులు ఉమ్మనేని గోపయ్య, కంభం ప్రభుదాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

మాకినేని బసవపున్నయ్యకు ఘననివాళి

ప్రజాశక్తి-ఉయ్యూరు

సిపిఎం నాయకుడు మాకినేని బసవపున్నయ్య వర్ధంతిని పురస్కరించుకుని ఉయ్యూరు శ్రామిక భవనంలో ఏర్పాటుచేసిన సభలో జిల్లా నాయకులు పాల్గొని నివాళులర్పించారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై,నరసింహారావు, కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.రఘు, కళ్ళం వెంకటేశ్వరరావు, టి.వి.లక్ష్మణస్వామి, కె.శివనాగేంద్రం, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురాల రాజేష్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమాచనేని జ్యోతి, నాయకులు బి.కీర్తి, ధనశ్రీ, నాయకులు బి.రాజేష్, టి.బాజీ బాబు, అన్నే సుబ్బారావు, కంభం కొండలబాబు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు



ఫోన్లను అందజేస్తున్న ఎస్‌పి జాషువా

రూ 50 లక్షలు విలువైన 200 మొబైల్ ఫోన్లు రికవరీ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

సెల్ ఫోన్ పోయింది ఇక దొరకదు అనుకున్న మొబైల్ ఫోన్లను సైతం రికవరీ చేసి బాధితులకు అందించామని జిల్లా ఎస్పీ జాషువా చెప్పారు. మిస్సింగ్ మొబైల్ ట్రాకింగ్ సిస్టమ్ (ఎంఎంటిఎస్) అప్లికేషన్ తో 2023 జనవరి నెల నుండి పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్ల బాధితుల ఫిర్యాదులు స్వీకరించి, సుమారు రూ.50 లక్షలు విలువ గల 200 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు ఎస్పీ చేతుల మీదుగా బుధవారం స్థానిక పోలీసు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎంఎంటిఎస్ మొబైల్ అప్లికేషన్ను ప్రజలు అందరూ వినియోగించుకోవాలన్నారు. ఫోన్ చోరీకి గురైనా, మిస్ అయినా వాట్సాప్ నంబర్ 9490617573కు హాయ్ లేదా హెల్ప్ అని మెసేజ్ పంపాలని తదనంతరం అడిగిన సమాచారం అందులో నిక్షిప్తపరచాలన్నారు. దొంగతనం చేయలేదని దొరికిన ఫోను ఉపయోగిస్తే, కేసుల్లో చిక్కుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కృష్ణాజిల్లా సిసిఎస్ పోలీస్ ఆధ్వర్యంలో అంతర్ జిల్లాలలో చైన్ మ్యాచింగ్ నేరాలకు పాల్పడుతున్న 6 కేసులలో 10 మంది ముద్దాయిలను పోలీసులు అదుపులోనికి తీసుకున్నామన్నారు. వారి వద్ద 157.540 గ్రాముల బంగారాన్ని సీజ్ చేశారని తెలిపారు. మొత్తం ఆరు కేసులలో 165 గ్రాముల బంగారాన్ని బాధితులు పోగొట్టుకుంటే వాటిలో 157 గ్రాములు రూ 8 లక్షల విలువగల బంగారం రికవరీ చేశామన్నారు. గుడివాడ వన్ టౌన్, టూ టౌన్, గుడ్లవల్లేరు, కృత్తివెన్ను పోలీస్ స్టేషన్లో పరిధిలో ఏటీఎం సెంటర్ల వద్ద ఏటీఎం కార్డుల మోసాలకు పాల్పడుతూ, జిల్లాలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న మంగళాపురం చెందిన ముద్దాయి గురుపత్తి శివ కోటేశ్వరరావు (36) ను సిసిఎస్ సిబ్బంది అదుపులోనికి తీసుకున్నారన్నారు. అతని వద్ద గుడివాడ వన్ టౌన్ కేసులో ఏటీఎం కార్డ్ నేరానికి సంబంధించిన రూ.1.30 లక్షలు, రూ.5 లక్షలు విలువచేసే 5 ద్విచక్ర వాహనాలను పోలీసులు రికవరీ చేశారని ఈ సంద్భంగా ఎస్పీ తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

గంజాయి ముఠా అరెస్టు

సమూలంగా నిర్మూలించాలనే ఆలోచనతో నెల రోజులుగా గంజాయి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో అదుపులోనికి తీసుకున్న 20 మంది నుండి సమాచారాన్ని రాబట్టి కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో 8 మందిని, హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురిని, జిల్లా వ్యాప్తంగా 5 మందిని అదుపులోనికి తీసుకున్నామన్నారు. యువకులు, మధ్యతరగతి కుటుంబాలు, ఉన్నత విద్యావంతులు కేసుల్లో చిక్కుకోవటం బాధాకరమైన విషయమన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాల వినియోగం విక్రయాలు, రవాణా వంటి వాటికి పాల్పడితే నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైక్యోటోపిక్ సబ్ స్టెన్స్ ఆక్ట్-1985 ప్రకారం కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయాలు చేస్తున్న పెదపూడి గ్రామంకు చెందిన పరింకాయల శ్రీనివాసరావు (35), పామర్రుకు చెందిన బండి కిషోర్ (20), పావులూరి రాకేష్(21), కొమ్మిశెట్టి చందు వెంకటేష్ (19), శ్రీకాకుళం జిల్లా హుకుంపేటకు చెందిన లక్ష్మినారాయణ (64) లను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. వారితో పాటు గంజాయి వినియోగిస్తున్న పామర్రుకు చెందిన మాచవరపు సాయి వీరస్వామి (24), దాలంకి భాను ప్రకాష్ (21), పటాన్ తాయిబ్ (20) లను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. వారి వద్ద నుండి 12 కిలోల గంజాయి, 4 సెల్ఫోన్లు, కారు, ద్విచక్ర వాహనం సీజ్ చేశామన్నారు. హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ పరిధిలో దువ్వ, విశాఖ జిల్లాకు చెందిన ఉరుకుటి శ్రీనివాసరావు ఏ వాసు, వడ్లపూడికి చెందిన మిరియాల సతీష్ కుమార్ అలియాస్ నాని (36), అనంతగిరికి చెందిన మాదాల రాములు అలియాస్ రాము (32), పెనుమర్తికు చెందిన దుర్గా రాజు (22), గాజువాకకు చెందిన సంగిరెడ్డి రాజేష్ అలియాస్ రాజాల (22) వద్ద సుమారు రూ 1.20 వేలు విలువగల 12 కేజీల గంజాయిని గుర్తించి అదుపులోనికి తీసుకొన్నామని తెలిపారు. ఒక కారు, నాలుగు సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు : మేయర్



ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగర పరిధిలో వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. నగర డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శ్రీశైలజతో కలిసి వారు బుధవారం విఎంసి కౌన్సిల్ హాలులో విలేకరులతో మాట్లాడారు. నగర ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. విఎంసి జనరల్ ఫండ్ నుంచి రూ.1.81 కోట్లు కేటాయించి సమ్మర్ యాక్షన్‌ప్లాన్ అమలుకు ఇంజినీరింగ్ అధికారులు పలు చర్యలు తీసుకుంటున్నారన్నారు. దీనిలో భాగంగా సర్కిల్-1కు రూ.49.90 లక్షలు, సర్కిల్-2కు రూ.64.39 లక్షలు, సర్కిల్-3కు రూ.67.20 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. నిర్దేశించిన సమయంలోపు పనులను పూర్తి చేసి, నగర వ్యాప్తంగా ఎక్కడా మంచినీటి ఎద్దడి రాకుండా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వేద పాఠశాలను సందర్శించిన చైర్మన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నిర్వహణలో పోరంకిలో ఉన్న స్మార్త మరియు వేద పాఠశాలను ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వేద పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించి, వారి నుంచి వివరాలు తెలుసుకున్నారు. వేద విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణము ఏర్పాటు చేయుటకు అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని పుస్తకాలు అందుబాటులో ఉంచుటకు గ్రంథాలయం ఏర్పాటు చేయాలన్నారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు పాల్గొన్నారు.



అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా జగన్ పాలన : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఒక్క అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రాన్ని సీఎం జగన్ అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చి సర్వనాశనం చేశారని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ ఘాటుగా విమర్శించారు. బుధవారం ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం 56వ డివిజన్ అధ్యక్షులు పిల్లా వంశీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎర్రకట్ట డౌన్ తదితర ప్రాంతాల్లో జరిగింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి వైసిపిపి గ్రహణం పట్టిందని, లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారని అన్నారు. అమరావతి, పోలవరంలను పూర్తిగా విస్మరించారని, జగన్‌కు ఇదే చిట్ట చివరి అవకాశమని రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైసిపికి తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. పవన్ కళ్యాణ్‌కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దాసిన జగదీష్, నుచర్ల పవన్ కళ్యాణ్, దేవకి, మురళి, చాంద్‌బాషా, ఆకుల రవిశంకర్, రెడ్డిపల్లి గంగాధర్, కొరగంజి వెంకటరమణ, బత్తుల వెంకటేష్, సిగానంశెట్టి రాము, మల్లెపు విజయలక్ష్మి , తిరుపతి అనూష పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-భవానీపురం

ఈ నెల 17న రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే ఇఫ్తార్ విందుకు విద్యాధరపురం లేబర్ కాలనీ స్టేడియం గ్రౌండ్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, నగర పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా, మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, శాసనమండలి సభ్యులు రుహుల్లా, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ప్రతి స్కీం వెనుక జగన్ స్కాం

ఎమ్మెల్యేలు కలిసి మరో రెండు లక్షల కోట్లు దోచుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి వారు భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. గంజాయి స్మగ్లింగ్‌కు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. ఇసుక, మైనింగ్, గంజాయి, మద్యంలో జగన్‌కు వాటాలున్నాయన్నారు. రేషన్ బియ్యం, ఎర్ర చందనం స్మగ్లింగ్ వంటివి పెద్దఎత్తున సాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో రూ.4.50 లక్షల కోట్లు అవినీతి జరిగిందన్నారు. ప్రజలపై జగన్ రెడ్డి చేసిన అప్పుల ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.10.50 లక్షలు అప్పు చేశారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆక్వా రైతులకు తక్కువ రేటుకే కరెంట్ అందజేస్తామన్నారు. బందరుపోర్టు నిర్మాణానికి తాము ప్రాధాన్యత ఇచ్చామన్నారు. వైసిపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర, మాజీ ఎంపి కొనకళ్ల నారాయణరావు, టిడిపి నాయకులు బోడే ప్రసాద్, బూరగడ్డ వేదవ్యాస్, వర్ల రామయ్య, మండలి బుద్ధప్రసాద్, నల్లగట్ల స్వామిదాస్, కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్‌రాజా తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు తన ప్రసంగంలో జిల్లాకు చెందిన మంత్రి జోగి రమేష్; గన్నవరం ఎమ్మెల్యే వంశీ, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని తదితరులపై విమర్శలు చేశారు. వారంతా అవినీతి పరులను విమర్శించారు. గన్నవరంలో టిడిపి మహిళా నాయకురాలి అక్రమ అరెస్ట్‌పైనా చంద్రబాబు తీవ్రంగా వైసిపి పాలకులపై విమర్శలు చేశారు. కృష్ణాజిల్లాలో జాతీయ రహదారులు, వంతెనలు, రోడ్లు తమ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి వివరించాం

అడుగడుగునా చంద్రబాబుకుకు ఘనస్వాగతం

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి' కార్యక్రమానికి జనం పోటెత్తారు. బుధవారం తొలిరోజు కృష్ణాజిల్లాలో చంద్రబాబుకు అపూర్వ స్వాగతం లభించింది. విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు దారి పొడుగునా చంద్రబాబును చూసేందుకు ప్రజలు రోడ్లపైకి వచ్చారు. దీంతో చంద్రబాబునాయుడు పర్యటన నాలుగు గంటలు ఆలస్యంగా మచిలీపట్నం చేరుకుంది. సాయంత్రం 6 గంటలకు మచిలీపట్నం హిందూ కాలేజీ ప్రాంగనానికి చేరుకోవాల్సిన చంద్రబాబు 10.30గంటలకు వచ్చారు. పెనమలూరు, పామర్రు, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ నియోజక వర్గాలకు చెందిన వేలాది మంది కార్యకర్తలు రోడ్ షోలో పాల్గొన్నారు. పెనమలూరు, పామర్రు, గూడూరు, మచిలీపట్నం తదితర ప్రాంతాల్లో గజమాలలు వేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. మచిలీపట్నం మూడు స్థంభాల సెంటర్ వద్ద నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ర్యాలీగా మచిలీపట్నం హిందు కళాశాల గ్రౌండ్స్ సభ వేదిక వద్దకు చేరుకున్నారు.

శతజయంతి ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన

పామర్రు మండలం నిమ్మకూరులో గురువారం నిర్వహించనున్న నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాల ఏర్పాట్లను నందమూరి రామకృష్ణ, నందమూరి సుహాసినిలు బుధవారం పరిశీలించారు. నిమ్మకూరులోని ఎన్టీఆర్ దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎన్టీఆర్ నిర్మించిన కలియుగ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. శతజయంతి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించి, వివరాలను చంద్రబాబుకు వివరించారు. అనంతరం నందమూరి రామకృష్ణ స్థానికులతో ముచ్చటించారు. నిమ్మకూరులో తన బాల్య స్మతుల్ని నెమరువేసుకున్నారు. ఎన్టీఆర్ శతజయంతి కార్యక్రమాల్లో భాగంగా తెలుగు యువత ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాంతంలో కనిపించిన ఉత్సాహం మళ్లీ కనిపిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ఇప్పుడే కనిపిస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పామర్రు నియోజకవర్గ ఇంచార్జ వర్ల కుమార్ రాజా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి వల్లూరుపల్లి గణేష్, గ్రామ సర్పంచ్ పడమట దుర్గా శ్రీనివాసరావు, తెలుగుదేశం నాయకులు దాలిపర్తి ప్రసాద్, వీరంకి వెంకటేశ్వరరావు, ఈడే నాని, పామర్తి కిషోర్, వల్లూరు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ వర్సెస్ వైసీపీ : గూడూరులో ఉద్రిక్తత

మచిలీపట్నం రూరల్ : చంద్రబాబు మచిలీపట్నం పర్యటన గూడూరు వద్ద బుధవారం స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు మధ్యాహ్నం నుండి వేలాది మంది టీడీపీ కార్యకర్తలు గూడూరు సెంటరుకు చేరుకున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర గృహ నిర్మాణశాఖామంత్రి జోగి రమేష్ ముక్కొల్లు, గంద్రం, కలపటం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాల ఆ విష్కరణకు భారీ ర్యాలీగా గూడూరు సెంటర్ కు వచ్చారు. దీంతో రెండు పార్టీల కార్యకర్తలు పార్టీ జెండాలతో తమ నాయకులకు జిందాబాద్ కొడుతూ నినాదాలు చేశారు. పోలీసులు సమయస్ఫూర్తిగా వ్యవహరించి మంత్రి జోగి రమేష్ ర్యాలీని వేరే మార్గం నుండి పంపించి వేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

బీసీల పక్షపాతి జగన్ : శ్రీకాంత్

ప్రజాశక్తి-భవానీపురం: బీసీల పక్షపాతి అని మరోసారి సిఎం జగన్ నిరూపించుకున్నారని విశ్వబ్రాహ్మణ, గౌడ, నాగ వంశం, భట్రాజు కార్పొరేషన్ చైర్మన్‌లు తోలేటి శ్రీకాంత్, మాదు శివరామ కృష్ణ, బొడ్డు అప్పల కొండ, కూరపాటి గీతాంజలి కొనియాడారు. గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్‌లో బుధవారం విలేకరులతో వారు మాట్లాడుతూ బిసి కులగణనను రాష్ట్రంలో చేపట్టి పూర్తి చేయాలని బీసీ సంక్షేమ శాఖా మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ అధ్వర్యంలో కమిటీ వేయటం హర్షించదగ్గ విషయం అన్నారు.

జనసేన రిలే నిరాహార దీక్షలు

అవనిగడ్డ : అవనిగడ్డ–కోడూరు ప్రధాన రహదారి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ అవనిగడ్డలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. స్థానిక పెట్రోల్ బంకు పక్కన శిబిరం ఏర్పాటు చేసి దీక్షలను చేపట్టారు. జనసేన ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ ప్రసంగించారు. 2016 నుండి అవనిగడ్డ–కోడూరు ప్రధాన రహదారి గోతులమయంగా ఉందనీ, ఇప్పటికే ప్రమాదాలకు గురై పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు.



గర్భిణీ స్త్రీలు, వృద్ధులు ఈ రోడ్డు వెంబడి ప్రయాణించలేక పోతున్నారని జనసేన నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దివిసీమ పర్యటన సందర్భంగా రూ.20 కోట్లు మంజూరు చేశామనీ, వారం రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అప్పట్లో చెప్పారని గుర్తుచేశారు. ఏడాదైనా ఇంకా పనులు ప్రారంభించలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరు నెలల క్రితం అవనిగడ్డ నియోజకవర్గ పర్యటన సందర్భంగా ఈ రోడ్డుకు రూ.35 కోట్లు మంజూరు చేసినట్టుగా చెప్పారన్నారు. అయినా పనులు మాత్రం ప్రారంభం కాకపోవడంతో విసుకు చెందిన జనసేన శ్రేణులు నియోజకవర్గ స్థాయిలో ఏడు రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేసేందుకు సిద్ధపడినట్లు తెలిపారు. బూర గడ్డ శ్రీకాంత్, తాడిశెట్టి సురేష్, రాయిపూడి వేణుగోపాలరావు, లంకే యుగంధర్, మత్తి వెంకటేశ్వరరావు, వంపుగడల చౌదరి, నూకల లక్ష్మయ్య, బచ్చు వెంకట్‌నాథ్, చెన్నగిరి సత్యనారాయణ, బాసు నాంచారయ్య నాయుడు, కొండవీటి సునీత, మర్రి గంగయ్య, పోషడపు రత్న గోపాల్, చూడగం విమల కృష్ణ, కనకాల వెంకటేశ్వరరావు, అర్జా కిరణ్‌కాంత్, బొప్పన భాను, రాజనాల వీరబాబు, కొక్కిలిగడ్డ లంకేశ్వరరావు, గుగ్గిలం అనిల్ రోహిత్, పబ్బి శీను, శ్రీ భాస్కర్ పసుపులేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు. అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషబాబు వక్తలను వేదికపైకి ఆహ్వానించారు.

సర్వహక్కులతో గృహ లబ్ధిదారులకు స్వగృహాలు : జోగి

ప్రజాశక్తి-బంటుమిల్లి, గూడూరు

ఇళ్ల లబ్ధిదారులకు జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం ఓ వరమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. పెడన నియోజవర్గంలోని బంటుమిల్లి సచివాలయం–1 వద్ద ఏర్పాటుచేసిన సభలో బంటుమిల్లి పంచాయతీ పరిధిలోని 205 మంది గృహ లబ్ధిదారులకు జగనన్న సంపూర్ణ గృహ హక్కు పట్టాలను మంత్రి జోగి రమేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం రూ.10తో రిజిస్ట్రేషన్ చేసి ప్రభుత్వం పట్టాలు అందజేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇందిరాగాంధీ, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ప్రభుత్వం పేదలకు పక్కా ఇళ్లు నిర్మించిందన్నారు. అలా ఇళ్లు నిర్మించుకున్న వారందరికీ ఆ ఇంటిపై హక్కు కల్పించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వన్ టైం సెటిల్‌మెంట్ విధానం తీసుకొచ్చారన్నారు. దీంతో లబ్ధిదారులకు ఆ ఇంటిపై పూర్తి హక్కు లభిస్తుందని, ఏదైనా అవసరం వస్తే ఇంటి పట్టాను బ్యాంకులో తనఖా పెట్టి నగదు తీసుకోవచ్చునన్నారు. అనంతరం బంటుమిల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని రాష్ట్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో పీ.ఎం. ఎం. ఎస్. వై. పథకంలో భాగంగా చోరంపూడి గ్రామానికి చెందిన తమ్మ అన్నపూర్ణ, తిరుమల శెట్టి రాజు,ములపర్రు గ్రామానికి చెందిన బొడ్డు నాగరాజు మత్స్యకారులకు మంజూరు చేయబడిన టీవీఎస్ ఎక్స్ఎల్ హెచ్ టి మోటార్ ఐస్ బాక్స్ తో కూడిన 3 ద్విచక్ర వాహనాలను మంత్రి జోగి రమేష్ పంపిణీచేశారు. ఆ తర్వాత సాయంత్రం గూడూరు మండలంలోని గండ్రం, ముక్కొల్లు, కలపటం గ్రామాల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని జోగి రమేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి సర్పంచ్ వెంట్రుప్రగడ కృష్ణవేణి సతీష్, జెడ్పీటీసీ మలిశెట్టి వెంకటరమణ, ఎంపీపీలు వెలివెల తారాశశి జ్యోత్స్న కష్ణ (చినబాబు), మండల ఉపాధ్యక్షులు ఒడిమి చిన్నారిబాబు, బంటుమిల్లి ఏఎంసి చైర్మన్ కొల్లాటి బాలగంగాధరరావు, వైస్ చైర్మన్ పాలడుగు బాబూరావు, బంటుమిల్లి మండల పార్టీ కన్వీనర్ ఎం.రాజబాబు, మండల సచివాలయ కన్వీనర్ కొప్పర్తి సుబ్బారావు, ఎంపీడీవో జె.స్వర్ణ భారతి, తహశీల్దార్ సత్యనారాయణ, బంటుమిల్లి ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వరరెడ్డి, ఎఫ్‌డిఒ డి.అంజనీ, సర్పంచులు, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ ఎస్ఐగా జి.రమేష్ బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ఎస్ఐగా జి.రమేష్ బుధవారం సాయంత్రం బాధ్యతలను స్వీకరించారు. బుధవారం సాయంత్రం ఆయన విధుల్లో చేరారు. గత మూడు నెలలుగా అవనిగడ్డ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లేకుండా నడుస్తోంది. గతంలో పనిచేసిన ఎస్ఐ కె.శ్రీనివాసరావును జనవరి నెలలో విఆర్‌కు పంపడంతో అప్పటినుండి ఎస్ఐ పోస్టు ఖాళీగా ఉంటోంది.



నియోజకవర్గ కేంద్రమైన అవనిగడ్డ పోలీస్ స్టేషన్లో ఇంతకాలం ఎస్సై లేకపోవడం ఇదే తొలిసారి. కాగా గన్నవరం పట్టణ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జి.రమేష్‌ను అవనిగడ్డకు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన బుధవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ తమ ప్రథమ కర్తవ్యమన్నారు. సాంఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించడంతోపాటు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా విధులు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆయనకు స్టేషన్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

ఐటిఐలో స్వల్పకాలిక కోర్సులు ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడలోని కె.బి.ఆర్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో త్వరలో స్వల్ప కాలిక కోర్సులు ప్రారంభిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ గొంది. హరిధర్మేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలోనే అంతర్జాతీయ రిక్రూట్మెంట్ డ్రైవ్ ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అంతర్జాతీయ కుశాల్ మహోత్సవాన్ని ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. యువతకు విదేశాల్లో ఉపాధి కల్పిస్తున్న జాతీయ నైపుణ్యాభివద్ధి సంస్థ ఇంటర్నేషనల్ (ఎన్ఎస్‌డిసిఐ), ఎపి రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ద్వారా నిర్వహించబడుతున్న మొదటి అంతర్జాతీయ రిక్రూట్మెంట్ డ్రైవ్ కోసం రిజిస్ట్రేషన్ లింక్ ప్రారంభమైందని పేర్కొన్నారు. ఈనెల 16లోగా https://kaushalmahotsav.nsdcdigital.org/International/Candidate/Candidate-Registration చేసుకోవాలని కోరారు. మిగతా వివరాల కోసం ఫోన్ : 08674–295953, చరవాణి :8555952320,8297574757లో సంప్రదించాలని కోరారు.

మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలెక్టరేట్

ఎపి గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎపిఆర్‌సి మైనార్టీ గురుకుల బాలురు పాఠశాల మచిలీపట్నంలో 2023–2024 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి.సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో ఎస్సీ, ఎస్టీ బాలురకు రిజర్వ్ చేసిన సీట్లను భర్తీ చేసేందుకు మే 20న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆయా తరగతుల్లో ప్రవేశానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 24లోగా ఆన్ లైనులో https://aprs.apciss.in వెబ్ సైట్‌లో దరఖాస్తు చేయాలని సూచించారు. 5.6,7,8 వ తరగతుల్లో మైనార్ట్స్ (ముస్లిం, బీసీ–సి) విద్యార్థులకు ఎలాంటి ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా ప్రవేశాలు కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తు కాపీని చిలకలపూడి ఏపిఆర్ఎస్ మైనార్టీ బాలురు పాఠశాల, మచిలీపట్నంలో సమర్పించాలని కోరారు. పూర్తి వివరాలకు పాఠశాలతో పాటు ప్రిన్సిపాల్ నెంబర్ 90(09–000173 ను సంప్రదించాలని కోరారు. శ్రీకాకుళం నుండి ఎన్టీఆర్ జిల్లా వరకు ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈనెల 24వ తేదీ నాటికి దరఖాస్తులు అందించాలని కోరారు. ప్రవేశ పరీక్ష మే 20న జరుగుతుందని పేర్కొన్నారు.

సురక్షిత మాతృత్వంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-గన్నవరం

సురక్షిత మాతృత్వంపై ప్రతి మహిళా అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ వి.విజయకుమార్ సూచించారు. జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు మదుపల్లి బాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ గర్భిణీ కాలంలో ప్రసవం, అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ఇందుకోసం ఉన్న ప్రభుత్వ సదుపాయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీసం ప్రసాదరావు, కార్యవర్గ సభ్యులు టంకాల జగన్, ఎ.సరోజ, బి.శిరీష పాల్గొన్నారు. మహిళా వాకర్స్ పెద్దఎత్తున హాజరయ్యారు.

నాయీ బ్రాహ్మణుల వినతి

అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నాయీ బ్రాహ్మణులకు అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని దేవస్థానాల్లోని పాలకమండళ్లలో ట్రస్ట్ బోర్డు సభ్యునిగా అవకాశం కల్పించాలని ఆ సంఘం ఆధ్వర్యంలో వైసిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే రమేష్ బాబుకు వినతి పత్రం అందజేశారు.

గన్నవరం ఎస్ఐగా నాగరాజు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం ఎస్ఐగా నాగరాజు బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ రమేష్‌బాబు అవనిగడ్డకు బదీలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా ఎస్పి ఉత్తర్వులు జారీచేశారు. విఆర్‌లో ఉన్న నాగరాజును గన్నవరం పంపారు. రమేష్‌బాబు గన్నవరంలో మూడేళ్లపాటు పని చేశారు. ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండటం ద్వారా గుర్తింపు తెచ్చుకున్నారు. ఉన్నతాధి కారుల్లోనూ పేరుపొందారు. కొత్తగా వచ్చిన నాగరాజు ఏవిధంగా పని చేస్తారో చూడాలని ప్రజలు అంటున్నారు.

AUCTION NOTICE
IN THE HONOURABLE COURT OF THE XVI ADDITIONAL DISTRICT JUDGE
ATNANDIGAMA, KRISHNA (NTR)DISTRICT,
E.P.1428/2021 IN A.A.320/2013

Between:
M/s. SHRIRAM TRANSPORT FINANCE COMPANY LIMITED ... DHr

And:
SRINIVASA ENGINEERING CONSTRUCTIONS COMPANY, Rep by its Managing partner Potluri.VishnuVardhanaRao and another ... JDr's

SALE OF IMMOVABLE PROPERTY

The General Public/ Interested bidders are hereby informed that in the above E.P. the below mentioned immovable properties belonging to Judgment Debtor herein are ordered for Sale in an open court auction, the said auction is to be held on 12-**05-2023** in the premises of XVI Additional District Judge at Nandigama, Krishna (NTR) District at **10:30 Am**.

SCHEDULE OF THE PROPERTY

Schedules of Immovable Property belongs to 1nd JDR Mr. Potluri.VishnuVardhanaRao acquired under sale deed dated 16-12-1998 executed by Mr. YerramreddyVenkateswaraRao under registered sale Deed No. 2314/1998 SRO kanchikacherla, Krishna (NTR) District.
Krishna (now NTR) District, kanchikacherla S.R.O, paritala Gram Panchyat and Village in Survey No.273/1A, an extent of Ac 0.78 cents of Dry land, being bounded by
East : Land of Mandala Nageswararao, Mutayya and others
South : Land of NamburiVenkayya
West : Land of ThotaNagalakshmi and others
North : Land of Mandala Mariyamma and others

DHR'S VALUE Rs.20,00,000/-
(BY ORDER OF THE COURT)
T.V.V.S.SARMA, ADVOCATES.
Nandigama, Krishna District

AUCTION NOTICE
IN THE HONOURABLE COURT OF THE XVI ADDITIONAL DISTRICT JUDGE ATNANDIGAMA, KRISHNA (NTR)DISTRICT,
E.P.509/2019 IN A.A.820/2012

Between:
M/s. SHRIRAM TRANSPORT FINANCE COMPANY LIMITED . . . DHr

And:
Sri.Venkateswara Transport Corporation and another ... JDr's

SALE OF IMMOVABLE PROPERTY

The General Public/ Interested bidders are hereby informed that in the above E.P. the below mentioned immovable properties belonging to Judgment Debtor herein are ordered for Sale in an open court auction, the said auction is to be held on **8-05-2023** in the premises of XVI Additional District Judge at Nandigama, Krishna (NTR) District at **10:30 Am**.

SCHEDULE OF THE PROPERTY

Schedules of Immovable Property belongs to 1nd JDR Mr. ThotakuraKiran Kumar acquired under sale deed dated 17-12-2003 executed by Mr. YerramreddyVenkateswaraRao under registered sale Deed No. 2197/2003 SRO kanchikacherla, Krishna (NTR) District.
ITEM NO – 1: Krishna (now NTR) District, kanchikacherla S.R.O, paritala Gram Panchyat, Paritala Village in Survey No.427/1, total extent of Ac 1.00 cents out of executant's land of Ac. 2.00 Cents out of Ac. 8.30 cents, being bounded by
East : Land of ChagantipatiVenkataNarayana
South : Land of SeelamVeraraghuvulu
West : Land of UppaluriKoteswaraRao and others
North : Land of CherukuriMurali Mohan
ITEM NO – 2: Krishna (NTR) District, kanchikacherla S.R.O, Paritala Gram Panchyat, Paritala Village in Survey No.429/1, total extent of Ac 2.75 cents out of executant's land of Ac. 11.35 Cents being bounded by
East : Land of KogantiKoteswaraRao
South : Land of Chagantipativenkatanarayana
West : Pantakaluva
North : Pantakaluva

DHR'S VALUE Rs.65,00,000/-
(BY ORDER OF THE COURT)
T.V.V.S.SARMA, ADVOCATES.
Nandigama, Krishna District

IN THE COURT OF THE 4TH ADDL. FAMILY JUDGE AT VIJAYAWADA
F.C.O.P.470/2021
(Maintenance)

Between:
1.Shaik Ayesha Farah
2.Shaik Mohammed Ayyan
3.Shaik Mohammed Rayyam
2&3 petitioners are being minors rep.by their mother and natural guardian Shaik Ayesha Farah ...Petitioners
And
Shaik Khaja Amjab Basha ...Respondent
To
షేక్ ఖాజా అంజాద్ బాషా,
తండ్రి: లేట్ షేక్ అన్సర్ బాషా, ముస్లిం, వయస్సు:35 సం.లు, వ్యాపారం R/o. విడిదిల్లు ఫస్టు ఫ్లోరు, పోరంకి, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా.

పై తెల్పిన 1వ పిటిషనర్ మనోవర్తి నిమిత్తం రెస్పాండెంట్ అయిన షేక్ ఖాజా అంజాద్ బాషా గారిపై పై తెల్పిన న్యాయస్థానం నందు పిటిషన్ దాఖలు చేసియున్నారు. గౌరవనీయ కోర్టు వారు అనేక పర్యాయములు రెస్పాండెంట్‌కు నోటీసులు జారీ చేసినప్పటికి అవి రెస్పాండెంట్‌కు చేరుట లేదు. కావున Substitute service క్రింద నోటీసు జారీ చేయుటకు న్యాయస్థానం వారి అనుమతి పొంది ఈ ప్రకటన చేయడమైనది. కావున రెస్పాండెంట్ ది.27–04–2023వ తేదీన ఉదయం గం.10–30లకు స్వయముగా గాని, లేక న్యాయవాది గారి ద్వారా గాని హాజరు కావలసినదిగా తెలియచేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)

Vuyyuru
dt.11-04-2023

ఇట్లు
Shaik Ayesha Farah,
W/o.Shaik Khaja Amjad Basha,
R/o.Canara Bank Building,
Katuru Road, Vuyyuru-521165,
Vuyyuru Mandal, Krishna Dist.,

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు,
విజయవాడ
ఓ.ఎస్.నెం.885/2020

బిట్వీన్:
పలతోటి మిరియ రాజు ...వాది
మరియు
దుక్కా అప్పలరాజు ...ప్రతివాది

ప్రతివాది అడ్రస్సు:
దుక్కా అప్పలరాజు తండ్రి:శ్రీరాములు, డోరు నెం.24–26–4, దుర్గాపురం, విజయవాడ–520003

పై నెంబరు దావాలో ప్రతివాది హాజరు నిమిత్తం ది.24–04–2023న వాయిదా వున్నది. మీకు ఏమైనా ఆక్షేపణలు అభ్యంతరాలు వున్నయెడల ఆరోజు ఉదయం 10–30ని॥లకు పై తెలిపిన కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ లాయరు గారి ద్వారా గానీ హాజరు అయి మీ అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనియెడల ఈ దావాను మీ పరోక్షముగా తీర్మానించబడును.

(బై కోర్టు ఆర్డరు)

వాయిదా తేదీ:24–04–2023
విజయవాడ,
ది.11–04–2023

చొక్కర దుర్గా ప్రసాదరావు,
న్యాయవాది,
డోరు నెం.6–10–19,
పిల్లా కనకయ్య వీధి, కొత్తపేట,
విజయవాడ–520001
సెల్ నెం:9347369307

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్.నెం.7/2022

బిట్వీన్:
పురం రమ్యస్ఫూర్తి ....వాది
మరియు
తుమ్మలపల్లి శ్రీనివాసరావు సన్నాఫ్ వెంకటేశ్వరరావు, హిందువు, వ్యవసా యం, పి.టి. కొత్తూరు, తిరువూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా .... ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాదికి శ్రీ కోర్టు వారు అనేక పర్యాయములు దావా సమన్లు పంపించగా ప్రతివాదికి దావా సమన్లు అంది ఉండలేదు. ప్రతివాది కోర్టులో ది.24–04–2023వ తేదీన ప్లీడర్ గారి ద్వారా గానీ లేక ప్రతివాది గానీ హాజరుగుటకు సమన్లు పేపరు పబ్లికేషన్ ద్వారా జారీ చేసి ఉన్నారు. కావున పై దావాలో ప్రతివాది ది.24–04–2024 తేదీన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేనియెడల దావా పరోక్షంగా తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి
అత్తునూరు ప్రభాకరరెడ్డి, బిఎస్సీ, బిఎల్,
వాది తరపు అడ్వకేట్
తిరువూరు, ఎన్టీఆర్ జిల్లా,
సెల్. 9440989132

ప్రజలు ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైంది

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-విజయవాడ: అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమైన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కాలంలో రాష్ట్రం అంధకారమయిందని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. విజయవాడ రాణిగారితోటలో వైసిపికి చెందిన 20 మంది చంద్రబాబు సమక్షంలో బుధవారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాణిగారితోటలో వైసిపి నాయకులను పింఛన్ అడిగిన పాపానికి 45 సంవత్సరాల ఒక ముస్లిం మహిళను అన్ని రకాలుగా బెదిరింపులకు గురి చేసి, కేసులు నమోదు చేసి, ఆమె గుండెపోటుతో చనిపోవడానికి కారణమయ్యారని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలు ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. రాణిగారితోట పరిధిలో 2.5 కిలోమీటర్ల పొడవునా ఒక్క ఇల్లు కూడా తొలగించకుండా కృష్ణా రిటైనింగ్ వాల్ నిర్మాణం గత టిడిపి ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రస్తుత వైసిపి పాలనాలో 1.2 కిలోమీటర్ల పొడవునా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేసి పేదలకు చెందిన ఏకంగా 500 గృహాలను తొలగించడం దారుణమన్నారు. రాష్ట్రంలో పెద్ద సైకోకు తోడు తూర్పు నియోజకవర్గంలో మరొక పిల్ల సైకో తయారయ్యాడని విమర్శించారు. వైసిపి గూండాలు, రౌడీలు టిడిపి రాష్ట్ర కార్యాలయంపై పడి ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారని, వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని అన్నారు. రూ.5,500 కోట్లు విద్యుత్ ఛార్జీల రూపంలో భారాన్ని రాష్ట్ర ప్రజలపై ఈ ప్రభుత్వం మోపిందని విమర్శించారు. ఒక చేత్తో రూ.10 ఇచ్చినట్లే ఇచ్చి మరొక చేత్తో రూ.100 గుంజడం



ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. ఇటువంటి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొమ్మారెడ్డి పట్టాభి, ఎమ్మెల్యే గద్దె రామమోహనరావు, టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

అగ్రవర్ణ పేదలకూ ఆర్థికంగా అండ

ఇబిసి నేస్తం ప్రారంభంలో ఎమ్మెల్యేలు మల్లాది, వెలంపల్లి



ఈబిసి నేస్తం చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-విజయవాడ: అణగారిన వర్గాలే కాకుండా అగ్రవర్ణ పేదలకై వైసిపి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈబీసీ నేస్తం పథకం ద్వారా ఎన్‌టిఆర్ జిల్లాలో 19,482 మంది అగ్రవర్ణ పేద మహిళలకు రూ.29.22 కోట్లు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఈబిసి నేస్తం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావుతో కలిసి ఎమ్మెల్యేలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ వర్గానికి చెందిన వారైనప్పటికి నిరుపేదలు ఆర్థికంగా బలోపేతం అయితే సమాజం అభివృద్ధి చెందుతుందనిఈబీసీ నేస్తం పథకాన్ని సిఎం అమలు చేస్తున్నారన్నారు. రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ క్షత్రియ, వెలమ వంటి ఓసి సామాజిక వర్గాలకు చెందిన నిరు పేదలకు ప్రతీ ఏడాది 15 వేల రూపాయలు చొప్పున మూడు సంవత్సరాల పాటు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటి మేయర్లు ఆవుతు శైలజారెడ్డి, బెల్లం దుర్గ, కార్పొరేషన్ చైర్మన్లు పి.గౌతమ్‌రెడ్డి, కె.గీతాంజలి దేవి, అడపా శేషు, తోలేటి శ్రీకాంత్, యం.శివరామకృష్ణ, బండి పుణ్యశీల, బిసి కార్పొరేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.రాజేంద్రబాబు పాల్గొన్నారు.

వి20 ఫ్యాన్‌ఫెస్ట్ కాంటెస్ట్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రముఖ టెలికామ్ బ్రాండ్ వి సరికొత్తగా క్రికెట్ ప్రేమికుల కోసం వి20ఫ్యాన్‌ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వి సంస్థ ప్రతినిధి రాజేష్ కన్నన్ ఒక ప్రకటనలో తెలిపారు. వి కస్టమర్ల కోసం ఈపోటీ కాంటెస్ట్‌ను నిర్వహిసుతన్నామని ఇందులో విజేతలు స్మార్ట్‌ఫోన్ గెలుచుకునే అవకాశం ఉందని తెలిపారు. రెండు నెలల పాటు జరిగే ఈపోటీలో ప్రతి రోజూ ఒక స్మార్ట్‌ఫోన్ గెలుచుకోవచ్చన్నారు. మే 28వ తేదీ వరకు జరిగే ఈ కాంటెస్ట్‌లో పాల్గొనేవారు వి ఫేస్‌బుక్ లేదా వి ఇన్‌స్టా, లేదా ట్విట్టర్ పేజీల ద్వారా లాగిన్ అయి తెలుసుకోవచ్చని తెలిపారు.

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 48వ డివిజన్ మోతి మసీద్ ప్రాంగణంలో గల షాదీఖానాలో షేక్ మహారాజ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ముస్లింలకు రంజాన్ తోఫాని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి, అత్తలూరి పెద్దబాబు, బాషా, షేక్ ఖాజా, మోతి మస్జిద్ కమిటీ సభ్యులు, చిచ్చా, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

పిఎస్‌సిఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీకి నాక్ డబుల్ ప్లస్ గ్రేడ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీకి యుజీసీ అనుబంధ సంస్థ నాక్ నుంచి 'ఎ డబుల్ ప్లస్' గ్రేడ్ పొందినట్లు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు చలువాది మల్లికార్జునరావు, పి.లక్ష్మణస్వామి చెప్పారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కళాశాల పనితీరుపై కేంద్ర ప్రభుత్వానికి చెందిన యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ అనుబంధ సంస్థ నాక్ (నేషనల్ అసిస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్) పరిశీలన చేసి గ్రేడింగ్‌లను ప్రకటిస్తుందన్నారు. దాని ప్రకారం ప్రభుత్వం నుంచి అనుమతులు, ఇతర అంశాల్లో గుర్తింపు లభిస్తుందన్నారు. దానికి సంబంధించి గత మాసంలో నాక్ నియమించిన ముగ్గురు విద్యావేత్తలు బందం తమ కళాశాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికను అందించిందన్నారు. నాక్ సంస్థ ఈ నెల 11వ తేదీన తమ కళాశాల అత్యంత ప్రతిష్టాత్మకంగా 'ఏ డబుల్ ప్లస్' గ్రేడ్‌ను ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో సుమారు 350 ఇంజనీరింగ్ కళాశాలలు ఉండగా తమ కళాశాల 'ఏ డబుల్ ప్లస్" గ్రేడ్‌ను



పొందిన ఏకైక కళాశాలగా పేర్కొన్నారు. ఇది అత్యంత ఉన్నతమైన గుర్తింపుగా తాము భావిస్తున్నామన్నారు. రానున్న కాలంలో విద్యార్థుల అభ్యున్నతికి అండగా ఉండే మరిన్ని కోర్సులను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, కేబీఎన్ కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పతంజలిశాస్త్రి, ప్లేస్‌మెంట్ అండ్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ ఎస్.మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారభేరి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ: మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 14 నుంచి సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రచారభేరి పోస్టర్‌ను బుధవారం విజయవాడ రైల్వే స్టేషన్ మెయిన్ గేట్ గడియార స్తంభం వద్ద విజయవాడ సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా సభ్యులు కె.దుర్గారావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాలలో మార్పులు తీసుకువస్తూ దేశ సంపదను కట్టబెడుతుందన్నారు. 14న మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ప్రచారభేరి ప్రారంభ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్, సిపిఐ జాతీయ కార్యదర్శి, ఎంపి వినయ్ విశ్వం పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె దుర్గావళి, నగర నాయకులు డి.కోటయ్య, ఎ.నాగబ్రహ్మం, జె.మరియ రాజు, ఎ.వి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

విజయవాడ: విజయవాడ సున్నపుబట్టీల సెంటర్‌లో ఆంధ్ర మోటార్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన



మజ్జిగ చలివేంద్రాన్ని హరి మహేందర్ సింగ్ సహనీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి కార్యక్రమాలకు తన ప్రోత్సాహం తప్పక ఉంటుందన్నారు. వేసవిలో పేదల దాహార్తి తీర్చడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ అసోసియేషన్ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గోనుగుంట వెంకటసుబ్బారావు, జనరల్ సెక్రటరీ సుంకర చంద్రశేఖర్, ట్రెజరర్ అన్నే శ్రీనివాసరావు, అమ్మ పూర్వ అధ్యక్షులు బొబ్బ నారాయణరావు, యార్లగడ్డ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: చిట్టినగర్ కలరా హాస్పిటల్ వద్ద 47వ డివిజన్ టిడిపి సీనియర్ నాయకులు గుండమాల దుర్గారావు ఇటీవల మరణించారు. ఆ కుటుంబానికి టిడిపి కార్యాలయంలో రూ.40 వేలు ఆర్థిక సాయాన్ని ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్‌మీరా బుధవారం అందజేశారు.

ఘనంగా పిఎన్‌బి వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: పంజాబ్ నేషనల్ బ్యాంక్ విజయవాడ సర్కిల్ కార్యాలయంలో బుధవారం బ్యాంకు 129వ వ్యవస్థాపక దినోత్సవ సంబరాలు జరిగాయి. నగరంలోని సర్కిల్ కార్యాలయంలో విజయవాడ సర్కిల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆర్.కృష్ణమూర్తి కస్టమర్లు, వాటాదారులకు వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సమన్వయంతో నగరంలోని సర్కిల్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కానూరులోని సీనియర్ సిటిజన్ ఫోరంలో బియ్యం, నిత్యావసర వస్తువులను అందచేశారు.





40 ఏళ్లు దాటితే కంటి పరీక్షలు తప్పనిసరి

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ

40 సంవత్సరాలు దాటిన వారు ప్రతిఒక్కరూకంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆప్తమాలజిస్టు డాక్టర్ ఎం.దీప్తి అన్నారు. తాడిగడపలోని ఆసుపత్రి ప్రాంగణంలో కంటి వైద్యంపై అవగాహనా సదస్సు బుధవారం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ దీప్తి మాట్లాడుతూ వయసు మళ్లిన వారిలో కంటి సమస్యలు సాదారణంగా వస్తుంటాయన్నారు. ప్రదానంగా పొడిబారిన కళ్లు, శుక్లం, గ్లకోమా, మధుమేహ రెటినోపతి, వయో సంబంధిత మాక్యులర్ క్షీణత వంటి కొన్ని కంటి వ్యాధులు వృదాప్యంలో సర్వసాధారణంగా వస్తాయన్నారు. స్త్రీలకు మోనోపాజ్ సమయంలో హార్మోనులలో మార్పులు కూడా కంటి సమస్యలను ప్రేరింపించే అవకాశం ఉందన్నారు. నేడు అత్యాధునిక వైద్యంతో కంటి సమస్యలను ముందుగానే గుర్తిస్తే సులభంగా చికిత్స చేయించుకోవచ్చని తెలిపారు.

అంబేద్కర్ విగ్రహ పనులు పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ

నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా గడుపు లోపు అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. స్వరాజ్య మైదానంలో జరుగుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను కమిషనర్ బుధవారం పరిశీలించిన కమిషనర్, క్వాలిటి కంట్రోల్ అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. కారిడార్ మొత్తంలో గ్రానైట్ ఫుట్ ఫాత్, ల్యాండ్ స్కేప్, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. నిర్ణీత గడువు లోపుగా పనులను పూర్తి చేయాలన్నారు. అవసరమైనచో అధనముగా కార్మికులను ఏర్పాటు చేసుకుని,రాత్రి వేళలలో కూడా పనులు వేగవంతంగా జరగడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుకున్న సమయానికి అంబేద్కర్ స్మృతివనం, విగ్రహం పూర్తి చేయాలని కాంట్రాక్టర్స్‌ని ఆదేశించారు.